10వ తరగతి పరీక్షా ఫలితాల ప్రత్యేక అనుబంధంతోపాటు

విశాలాంధ్ర
ఏజంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు రు. 4-70 రు. 5-00
3 నెలలకు 14-00 15-00
6 నెలలకు 28-20 30-00
సంవత్సరమునకు 56-40 60-00
దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No 75301
ఉదయం
★ ★ Regd No. 203

విశాలాంధ్ర

706 708

గుణము పొందుపు
అక్షలాదులు నుపయోగించు
సాధారణము పాకెట్లు తప్ప, ఉప్పు
[illegible]
సమ్మతకమైన ఆయుర్వేద ఔషధములు
[illegible] నరముల బలవృద్ధి టానిక్
[illegible] ఆరోగ్యమును వృద్ధిపరచును
బృంగామలక తైలము
[illegible] విజయవాడ
మా ఔషధములుగా ఉండుట మీ కష్టమునా?

సంపుటి 22 సంచిక 103 | విజయవాడ 28-6-72 బుధవారం | 12 పేజీలు 20 పై.

శిఖరాగ్రసభలో పాల్గొనేందుకు ప్రధాని సిమ్లా ఆగమనం

శ్రీ డి.పి.ధార్‌తోసహా పలువురు ఉన్నతాధికారుల రాక

సిమ్లా, జూన్ 27

భారత్-పాక్ శిఖరాగ్ర చర్చలలో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగ విధాన నిర్ణాయక కమిటీ శ్రీ డి. పి. ధార్‌లు నేడిక్కడకు చేరుకున్నారు.

శ్రీమతి గాంధీకి స్వాగతం చెప్పేందుకు వర్షం కురుస్తున్నప్పటికీ సిమ్లావాసులు గొడుగులు వేసుకుని రోడ్డు కిరువైపులా నుంచున్నారు.

ముర్రీలో గత ఏప్రిల్‌లో జరిగిన ప్రత్యేక ప్రతినిధుల స్థాయీ చర్చలలో పాల్గొన్న శ్రీ డి. పి. ధార్ శిఖరాగ్ర చర్చలలో ప్రధాన మంత్రికి సహాయం చేస్తారు.

వాతావరణం సరిగా లేనందువల్ల ప్రధాన మంత్రి సిమ్లా రాక ఆలస్యమయింది. చండీఘర్‌నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీమతి గాంధి వచ్చారు.

అంతకుముందు ఢిల్లీనుండి చండీఘర్ వెళ్ళేటప్పుడు కూడా వాతావరణం సరిగా లేక ప్రయాణం ఆలస్యమయింది.

పాక్ అధ్యక్షులు జడ్. ఎ. భుట్టో రేపు యిక్కడకు వస్తారు. వాతావరణం సరిగా లేకపోయినట్లయితే భుట్టో 100 మైళ్ళు కారులో ప్రయాణంచేసి యిక్కడకు చేరుకోవలసివుంటుంది.

వచ్చే 24 గంటలలో భారీ వర్షాలు పడే అవకాశం వున్నదని వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

వాతావరణం సరిగాలేనట్లయితే చండీఘర్‌నుండి భుట్టో సిమ్లాకు వెళ్ళేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేశారు,

భుట్టో రేపు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తో కలిసి ప్రత్యేకవిమానంలో చండీఘర్ నుండి యిక్కడకు రావలసివున్నది,

అన్నాదాలే విమానాశ్రయంలో ప్రధాన మంత్రికి హిమాచల్ ప్రదేశ్ గవర్నరు శ్రీ యస్. చక్రవర్తి, ముఖ్య మంత్రి శ్రీ వై. యస్. పార్మార్, పశ్చిమ విభాగం సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ కె. పి. కాండెత్ ప్రభృతులు స్వాగతం చెప్పారు. ప్రధాన మంత్రితో కాక శ్రీ ధార్ ఉదయమే ప్రత్యేక విమానంలో వచ్చారు. శ్రీ ధార్‌తో విదేశాంగశాఖ ఉన్నతాధికారులు కూడ చర్చలలో పాల్గొనే భారత్ నాయకులకు సాయం చేసేందుకు వచ్చారు.

తాష్కెంట్ తరువాత ఆ దేశాల మొదటిసారిగా జరగబోతున్న భారత్-పాక్ శిఖరాగ్ర సమావేశం వార్తలను సేకరించేందుకు దేశ, విదేశ పత్రికా విలేకరులు సిమ్లా చేరుకున్నారు.

శిఖరాగ్ర చర్చలు రిట్రీట్ భవనంలో జరుగుతాయి. రిట్రీట్‌కు సమీపంలో వున్న హిమాచల భవనంలో ప్రధానమంత్రి బస చేస్తారు.

రేపొచ్చే భుట్టో వార్నెస్ కోర్టులో విడిది చేస్తారు.

రెండు దేశాల నాయకులు ప్రతిరోజు తమ విడిదిల నుండి బయలుదేరి రిట్రీట్‌లో సమావేశమవుతారు.

అకలి భరించలేక ఆత్మహత్య

వరంగల్ తాలూకా తీగారంలో

వరంగల్, జూన్ 27

వరంగల్ తాలూకా తీగారం గ్రామంలో మహబూబ్ అనే పేదవాడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఈ నెల 5వ తేదీ జరిగింది.

తినడానికి తిండిలేక, పశువులకు మేత లేక యీ దురంతానికి పాల్పడ్డాడు. అతని భార్య 3 మాసాల క్రితం చనిపోయింది. నలుగురు పిల్లలున్నారు.

ఈ వార్త తెలియగానే తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మహబూబ్, రైతు నాయకులు శ్రీ ఇస్మాయిల్ వెళ్ళి పరిశీలించడం జరిగింది. [illegible] పోలీసు స్టేషన్ నుండి ముగ్గురు పోలీసులు వచ్చారు. పంచనామా సమయంలో గ్రామస్థులు అకలి భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఎంత చెప్పినా పోలీసులు వినిపించుకోలేదు.

శవంతోపాటు పిల్లవాణ్ణే హనుమకొండకు తీసుకుపోయారు. పోస్టుమార్టం అనంతరం శవం దహనం చేసేందుకు దిక్కుతోచక ఆ పిల్లవాడు అంగలార్చుతూ వుంటే ప్రజలు సహాయం చేయడం జరిగింది.

భారత్‌లో తప్ప ముజిబ్‌ను ఎక్కడైనా కలుసుకుంటాను

— భుట్టో

లాహోర్, జూన్ 27

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్‌ను భారత్ భూభాగంపై తప్ప ఎక్కడైనా కలుసుకుంటానని నేడు యిక్కడ పాక్ అధ్యక్షులు భుట్టో [illegible] నుద్దేశిస్తూ ప్రసంగించారు.

సిమ్లాలో జరిగే శిఖరాగ్ర చర్చల సందర్భంగా భుట్టో ఈ ప్రసంగం చేశారు.

పాక్ ప్రజల భావాలకు విరుద్ధమైన ఏ నిర్ణయాన్ని అంగీకరించబోనని, సహజీవన సిద్ధాంతాన్ని భారత్ గౌరవించినపుడే ఉపఖండంలో శాంతి సాధించబడుతుందని ఆయన అన్నారు.

పాక్‌ను భారత్‌కు అనుకూలంగా లొంగదీయడానికి యింతకన్నా మంచి సమయం దొరకదని భారత్‌లో చాలా మంది ప్రజలు అనుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

"కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు సమస్యపై రాజీపడేదిలేదని ఆయన అన్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

9 మంది మృతి

కాబూలు, జూన్ 26

ఉత్తర ఆఫ్ఘనిస్థాన్‌లో గతరాత్రి సంభవించిన భూకంపంలో 9 మంది మృతి చెందారు. 5 గురు గాయపడ్డారు.

రాజమండ్రిలో ఎ.పి.టి.యు.సి. మహాసభలు

హైదరాబాద్, జూన్ 26

ఎ. పి. టి. యు. సి మహాసభలను 1972 నవంబరు 17, 18, 19 తేదీలలో రాజమండ్రిలో జరపాలని ఎ. పి. టి యు.సి కార్యవర్గం నేడు నిర్ణయించింది.

బోనస్ సమీక్ష కమిటీ వెంటనే తన తాత్కాలిక నివేదికను అందజేయాలని, 8 1/3 శాతం కనీస బోనసును మంజూరు చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

బోనస్‌పై [illegible] సాధించినందుకు సింగరేణి గని కార్మికుల యూనియన్‌ను కార్యవర్గం అభినందించింది. ప్రభుత్వ రంగంలోని అన్ని పరిశ్రమలు యీ సూత్రం ప్రకారం బోనస్ లేక ఎక్స్‌గ్రేషియాను వెంటనే పెంచాలని డిమాండ్ చేసింది.

వేతనాలు, అలవెన్సుల పెంపుదలకోసం కక్షసాధింపు బదిలీలు, సర్వీసుల నుండి ఉద్యోగుల తొలగింపులకు వ్యతిరేకంగా ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఉద్యోగుల పోరాటానికి కార్యవర్గం తోడ్పాటును ప్రకటించింది. జులై 15 నుండి ప్రారంభం [illegible] యస్. ఆర్. టి. సి. ఉద్యోగుల సమ్మెను బలపరచవలసిందిగా అన్ని యూనియన్లకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

డిమిట్రావ్‌పై సదస్సులు

హైదరాబాద్, జూన్ 26

జార్జి డిమిట్రావ్ 90 జన్మదినోత్సవం సందర్భంగా, "కమ్యూనిస్టు వుద్యమ పురోగతికి, సిద్ధాంత సంపుష్టికి ఆయన చేసిన కృషిపై హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంలలో వరుసగా జులై 1, 2, 3, 4 తేదీలలో సదస్సులు జరుగుతాయి.

మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ, భారత కమ్యూనిస్టుపార్టీ తదితర సంస్థల ఆధ్వర్యాన ఈ సదస్సులు జరుగుతాయి.

భారతదేశంలోని బల్గేరియా రాయబార కార్యాలయం ప్రథమ కార్యదర్శి సి. [illegible] హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో జరిగే సదస్సులలో ప్రసంగిస్తారు.

దౌత్య సంబంధాల పునరుద్ధరణకు పాక్ సంసిద్ధత : భుట్టో ప్రకటన

ప్రత్యక్ష సంప్రదింపులద్వారా సంబంధాలు మెరుగుపరచుకోవాలని రేడియో ప్రసంగంలో వెల్లడి

లాహోర్, జూన్ 27

మధ్యవర్తుల ద్వారా కన్న ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారానే భారత్ - పాక్‌ల మధ్య సంబంధాల విషయమై చర్చించుకోవడం ఉత్తమంగాబట్టి భారత్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు పాకిస్తాన్ సిద్ధమని భుట్టో నేడు రేడియో ప్రసంగంలో ప్రకటించారు.

భారత్‌తో శిఖరాగ్ర చర్చలకై వెళ్ళనున్న తరుణంలో దేశ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ 1965 యుద్ధ సమయంలో కూడ భారత్‌తో దౌత్య సంబంధాలను పాక్ తెంచుకోలేదని డిసెంబరు యుద్ధం వరకు రాయబారాలు కొనసాగాయని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ ఉపఖండంలో శాశ్వత శాంతినే ఆకాంక్షిస్తున్నది. అయితే తన గౌరవాన్ని మాత్రం అందుకు తాకట్టు పెట్టడానికి ఒప్పుకోదు. ఉభయులకూ సమానమైన ఉభయులకూ ఆమోదయోగ్యమైన శాంతి ఏర్పడాలి. పాకిస్తాన్ శాంతి స్థాపనకై నిర్దిష్టమైన కొన్ని ప్రతిపాదనలను చేసింది. భారత్ అలాంటివి ఏమీ చేయలేదు. శాంతి అనే దాన్ని ఎవరు బలవంతంగా ఒకరిపై రుద్దేదిరాదు అనే విషయాన్ని భారత్ నాయకులు కూడ గుర్తిస్తారని ఆశిస్తున్నాను. ఏకపక్ష పరిష్కారంవల్ల అస్థిరత్వం కొనసాగుతుంది. యుద్ధానికికూడా దారితీసి ప్రమాదకరంగా గుణపాఠం నేర్పుతుంది అని ఆయన చెప్పారు.

ఉపఖండంలో సుస్థిర శాంతి స్థాపనకై ప్రస్తుతం ఉన్న అవరోధాలను గత యుద్ధ అవశేషాలను నిర్మూలించాలని భుట్టో విజ్ఞప్తి చేశారు.

మా యుద్ధ ఖైదీలు, పౌరులు మాకు తిరిగి అప్పగించబడాలి అని అన్నారు.

శాసనమండలి ఎన్నికల నిర్వహణకు ఉన్నతాధికారి

కమ్యూనిస్టు ప్రతినిధి వర్గానికి హామీ

న్యూఢిల్లీ, జూన్ 27

రాష్ట్రంలో రానున్న శాసనమండలి ఎన్నికలలో అన్ని దశలలోను రహస్య ఓటింగ్ పద్ధతిని జాగ్రత్తగా నిర్వహించేందుకుగాను తాను హైదరాబాదుకు వెళతానని కేంద్ర ఎన్నికల కమిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ [illegible] నేడు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు.

శాసన మండలి ఎన్నికలలో రహస్య ఓటింగ్ పద్ధతి సక్రమంగా అమలు జరిగే అవకాశం లేదని ఏ ఓటు ఎవరు ఎవరికి వేశారో తెలుసుకో [illegible] ఇటీవల [illegible] కమ్యూనిస్టుపార్టీ ఆందోళన ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. శ్రీ ఈశ్వరరెడ్డి, కమ్యూనిస్టు నాయకులు శ్రీమతి పార్వతీ కృష్ణన్‌లు కలుసుకొనగా డిపుటీ [illegible] విధంగా హామీయిచ్చారు.

ప్రణాళికలో కోత ఫలితంగా

సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో పెద్దఎత్తున రిట్రెంచ్‌మెంట్

హైదరాబాద్, జూన్ 26

ఈ సంవత్సరం ఆర్థిక కేటాయింపులతో కోత విధించినందువల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో 750 మంది ఇంజనీర్లు, 600 మంది గుమాస్తాలు, 1000 మంది నాల్గవ తరగతి ఉద్యోగులు రిట్రెంచ్ చేయబడతారని నేడు శాసనమండలిలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ పి. నరసారెడ్డి తెలియచేశారు.

శ్రీ రోశయ్య ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి పై విషయం తెలియజేశారు.

రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులను కల్యాణి రిజర్వాయర్‌తోసహా, గిరిజనప్రాంతాలకు నీటి సరఫరా చేసే పథకాలు, భూమి హద్దుల రికార్డులలో [illegible] జరుగుతుందని శ్రీ నరసారెడ్డి తెలిపారు.

అదనపు సిబ్బందికి ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరామని శ్రీ రెడ్డి చెప్పారు. దీనితోపాటు అదనపు సిబ్బందికి ఉపాధికల్పించేందుకుగాను రాష్ట్రప్రభుత్వం కొన్ని పథకాలను మంజూరుచేసిందని, ఈ పథకాలకు తుదిరూప మివ్వబడుతుందని ఆయన చెప్పారు.

శ్రీశైలం. నాగార్జున సాగర్ ప్రాజెక్టులలో రిట్రెంచి చేయబడిన సిబ్బందికి తిరిగి ఉపాధి కల్పించేటందుకు ఇతర శాఖలలో కొత్తగా జూనియర్ ఇంజనీర్లు సూపర్‌వైజర్లు, ఓవర్‌సీర్ల పోస్టుల నియమించ

(మిగతా 2వ పేజీలో)

ఖచ్చితంగా కాల్పుల విరమణ అమలు

భారత్-పాక్ సైన్యాధిపతుల ఒప్పందం

రావల్పిండి, జూన్ 27

కాల్పుల విరమణ ఒప్పందాన్ని యీ రోజునుండి ఖచ్చితంగా అమలు జరపాలని భారత్, పాకిస్తాన్ సైన్యాధిపతులు అంగీకరించారని నేడిక్కడ ప్రకటించారు.

కాల్పుల విరమణ ఉల్లంఘనలు కొన్ని జరిగిన అనంతరం ఇక్కడిగాం ఐక్యరాజ్య సమితి సైనిక పరిశీలకుల గ్రూప్ అధిపతి ద్వారా రెండుదేశాల సైన్యాధిపతులు యీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

ఉల్లంఘనలద్వారాఏర్పడిన ఉద్రిక్తతల సడలింపుకు రంగం సిద్ధం తోడ్పడగలదనే ఆశాభావాన్ని ప్రభుత్వ ప్రతినిధి తెల్పారు. భారతీయ కాలమానం ప్రకారం యీరోజు మధ్యాహ్నం 3-30 గంటలనుండి ఒప్పందం అమలులోకి వస్తుంది.

ఉత్తర వియత్నాం భూభాగంపై 5 అమెరికా విమానాల కూల్చివేత

హనోయ్‌నుండి పౌరుల తరలింపు

సైగాన్, జూన్ 27

ఉత్తర వియత్నాంపై నిన్న ఐదు అమెరికా యుద్ధ విమానాలను కూల్చి వేసినట్లు హనోయ్ రేడియో తెలియచేసింది.

ఐదింటిలో మూడు విమానాలను రాజధాని హనోయ్ ప్రాంతంలో కూల్చివేయటం జరిగింది.

దీనితో ఇప్పటికి ఉత్తర వియత్నాంపై 3,691 విమానాలను కూల్చివేయటంజరిగింది. మార్చి ప్రారంభంలో దాడుల తీవ్రమయినప్పటి నుండి 246 విమానాలు కూల్చివేయబడ్డాయని హనోయ్ రేడియో తెలిపింది. మొన్న నాలుగు విమానాలను కూల్చివేయటం జరిగింది.

రాజధానికి రెండు కిలోమీటర్లకు చేరువ వచ్చి అమెరికా యుద్ధ విమానాలు బాంబుదాడులు ప్రారంభించటంతో స్త్రీలు, పిల్లలు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు వెళ్ళవలసిందిగా సలహాయిచ్చారు.

లౌడ్‌స్పీకర్లలో "తరలింపు కార్యక్రమం తక్షణ కర్తవ్యం" అంటూ పౌరులకు చెప్పారు.

హనోయ్ ప్రాంతంలో అమెరికా విమానాలు అనేకదఫాలు దాడులుచేశాయి. ఈరోజు దాడి చేసిన విమానాలలో మూడింటిని కూల్చివేసినట్లు లౌడ్‌స్పీకర్‌లో తెలియజేశారు.

గత 24 గంటలలో జరిగిన 12 దాడులు ప్రధానంగా అత్యధిక జనాభాగల ప్రాంతాలలో జరిగాయి.

తెల్లవారుఝామున రెండు గంటలకు పెద్దదాడులుజరిగాయి. ఆ సందర్భంగా పౌరులు, వృద్ధులు సరాసరి 30 నిమిషాల సేపు [illegible].

ఉదయం 7 గంటలకు అమెరికా జెట్ విమానాలు తిరిగి దాడి చేశాయి. విమాన విధ్వంసక కాల్పుల మధ్య 50 సార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి.

సరిగా మూడుగంటల తరువాత 10 గంటలకు నాలుగు ఫాంటమ్ ఫైటర్ బాంబర్లు నగరానికి దక్షిణంగా వున్న ప్రాంతంపై

(మిగతా 2వ పేజీలో)

కాకినాడ, బందరు రేవుల అభివృద్ధికి నిర్ణయం

రాష్ట్రశాసనసభలో మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ మాణిక్‌రావు వెల్లడి

హైదరాబాద్, జూన్ 27

కేంద్ర రంగంక్రింద కాకినాడ రేవును, రాష్ట్ర రంగంలో బందరు రేవును అభివృద్ధి పరచటానికి నిర్ణయించటం జరిగిందని మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ మాణిక్‌రావు నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియచేశారు.

కాకినాడ రేవు అభివృద్ధి నిమిత్తం కేంద్రప్రభుత్వం నుండి కోటి 50 లక్షల రూపాయలను పొందడం జరిగింది అన్నారు.

బందరు రేవు అభివృద్ధికి రు. 10 లక్షలు కేటాయించటం జరిగిందని అనుబంధప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వనరులు లభించినపుడు రాష్ట్రంలోని చిన్న చిన్న రేవుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధి కార్యక్రమా [illegible] తమిళనాడు, మహారాష్ట్ర రేవులద్వారా [illegible] రాష్ట్రంలోని రేవులలోనే [illegible] ప్రస్తుతమున్న కొన్ని [illegible] రాష్ట్రంలోని రేవులకు మళ్ళించటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు.

చౌ-ఎన్-లైతో సిరిమావో చర్చలు

హాంగ్‌కాంగ్, జూన్ 27

శ్రీ లంక ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారు నాయకే నిన్న చైనా ప్రధాన మంత్రి చౌ-ఎన్-లైతో చర్చలు జరిపారని నవచైనా వార్తా సంస్థ తెలిపింది.

10వ తరగతి
పరీక్షాఫలితాలు
లోపలి పేజీలలో


భాషలు వేరయినా భావన ఒకటె! దారులువేరయినా గమ్యం ఒకటే! కులమత,బాషాంతర,ప్రాంతీయ సంకుచిత తత్వాలకు అతీతమైనది నటన. ఈ సత్యాన్ని ఋజువు చేస్తూ "హంతకులు-దేవాంతకులు" చిత్రంలో నానటనను మెచ్చి నన్ను ఉత్తరాలద్వారా ఆశీర్వదించిన ఆంధ్రప్రేక్షకమహాశయులందరకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి. ఇదేవిధముగా ఎల్లప్పుడూ మీప్రోత్సాహాన్నికోరే

మీ
నాగేష్

యస్.ఆర్. [illegible]
హంతకులు దేవాంతకులు
దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్
[illegible] యస్.వి.సుబ్బరాజు-ఎమ్.కె.రాధ [illegible]
ANNAPURNA


పనామా
ఒక మంచి సిగరెట్టు
మంచి పొగాకుతో మంచి సిగరెట్టు
ఎంతో మంచిది ఆనందానికి...
ఎంతో మంచిది ఇతరులకు ఇచ్చేందుకు!
గోల్డెన్ టొబాకో కంపెనీ లి.
బొంబాయి-56
భారత దేశములో [illegible]
[illegible]
GT (P) 702-Tel
Panama
20
Specially blended for a cool and fragrant smoke from selected Virginia Tobacco leaves.
GTK GOLDEN TOBACCO COMPANY

విశాలాంధ్ర
1972 జూన్

సిమ్లా శిఖరాగ్ర సభ

భారత-పాక్ శిఖరాగ్ర సమావేశానికి హాజరయేందుకు వస్తున్న అధ్యక్షులు భుట్టోకీ, పాక్ సోదర ప్రజలకూ భారత ప్రజలు మైత్రీ సద్భావాలను వ్యక్తం చేస్తున్నారు.

భారత ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనకు ఉభయ దేశాల ఉమ్మడి కృషి వినా వేరే మార్గం లేదు.

సిమ్లాలో నేడు ప్రారంభం కానున్న శిఖరాగ్ర సమావేశం ఈ మహోన్నత కృషికి నాందీవాచకం పలకగలదని ఆశిస్తున్నాం. ఉభయ దేశాల స్నేహసాధనకు యిదొకమహత్తరావకాశం.

ఉభయ దేశాలమధ్య తీవ్రమైన వివాదాలు, సమస్యలున్న వాస్తవాన్ని ఎవరూ కాదనరు. కాని అదే సమయంలో వాటిలో అనేకం అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సృష్టి అనేది కూడా అంతే వాస్తవం.

పాక్ మాజీ పాలకులు భారత-పాక్ వైమనస్యాలను పెంచి పోషించి పచ్చి అభివృద్ధి నిరోధకులైన తమ అధికారాన్ని నిలబెట్టుకోనేందుకు దానిని విధాన స్థాయికి తీసుకువెళ్ళారు. ఈ దుశ్చర్య పాక్ ప్రజలకు తీవ్రనష్టం కలిగించటమేకాక, మన దేశ ప్రజలకు విచారాన్ని, దుఃఖాన్ని కలిగించింది. అయితే చరిత్ర గతి బలవత్తరమైనది. మన ఇరుగుపొరుగు దేశాలమధ్య స్నేహం, శాంతి కోరే శక్తులదే నానాటికీ పైచేయి అవుతూ వుంది. ఇటీవల జరిగిన సాయుధ సంఘర్షణ తర్వాత కూడా ఈశక్తులు మరింత బలపడ్డాయి. భారత-పాక్ స్నేహానికి శత్రువులైనవారు ఉభయదేశాల ప్రజలలో ఎవ్వరికీ మిత్రులు కారనే సత్యాన్ని జీవితమే రుజువు చేసింది. ఉభయ దేశాలమధ్య స్నేహశాంతి సాధన కృషి అంతిమ విజయం ఈనాడు మన అతిథిగా వస్తున్న అధ్యక్షులు భుట్టోపై ఆధారపడివుంది.

పరస్పరం సమానత్వం, గౌరవం ప్రాతిపదికలపై ఉభయ దేశాలమధ్య స్నేహ, సహకారాల సాధనే భారత దేశపు రాజకీయ విధానం. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ యీ విషయాన్ని పదే పదే స్పష్టంచేశారు. ఇదేదో రాజకీయ,దౌత్యపరమైన ప్రయోజనాల దృష్ట్యా చెబుతున్నది కాదు. ప్రతివారి హృదయంలో నున్న ప్రగాఢవాంఛకి ప్రతీక.

మన ఉభయదేశాలమధ్య స్నేహం, శాంతినికోరి ఆ కృషిలోనే అమరుడైన మహాత్ముడు గాంధీజీ బలిదానం యీ సందర్భంగా స్ఫురణకురాక మానదు. భారత దేశానికి సంబంధించి నంతవరకు శిఖరాగ్ర సమావేశంలో యీ భావనాప్రేరిత లక్ష్యమే మార్గదర్శకంగా వుంటుందని మా విశ్వాసం. మనం కోరేది ఉభయదేశాల మధ్య ఏదో తాత్కాలిక సామరస్యం కాదు. ఇరుగు పొరుగు వారమైన మన మధ్య భావసమైక్యత, సాన్నిహిత్యం, ఎప్పుడూ తిరిగి చెరగని శాంతి స్నేహాలు. మన దూరదృష్టికీ, విజ్ఞతకూ సిమ్లా సమావేశం ఒక సవాలు.

ఈ సమావేశంలో ఏంజరుగుతుందో, ఫలితాలు ఎలా వుంటాయనో ఊహాగానం చేయటం మా అభిమతం కాదు. కాని మన రెండు దేశాలమధ్య స్నేహ సద్భావాల సాధనకు భంగకరమైనదేదీ జరగరాదనేదే మా ప్రగాఢ వాంఛ. పాత తగవులు పై లక్ష్యసాధనకి ఆటంకం కారాదనే మా ఆశ. స్నేహం, సద్భావం వుంటే ఉభయ దేశాలమధ్య పరిష్కారంకాని సమస్యలు, వివాదాలు – యిప్పటివి కానీండి, గతంలోనివి కానీండి–లేవనేదే మా నిశ్చితాభిప్రాయం. ఈకర్తవ్యంపైకి కొంత కష్టమైనదిగా కనిపించినప్పటికీ జీవిత వాస్తవాలు కలిగించే విజ్ఞత, సహృదయత, దూరదృష్టి సిమ్లాసమావేశం లక్ష్యాలు సాధింపబడటానికి అవసరం.

భారత - పాక్ సంబంధాలపై మొత్తంగా శిఖరాగ్ర సమావేశంలో చర్చ జరిగి ఉభయ దేశాల మధ్య సమగ్ర ఒప్పందం సాధించబడాలి. కనీసం అందుకు అవసరమైన దృఢప్రాతిపదికనైనా అది సాధించాలి. గతాన్ని విస్మరించి అభేద్యమైన స్నేహవారధి నిర్మించటం ప్రథమ కర్తవ్యం. పాత తగవులు యిందుకు అడ్డురాకూడదు. భారత - పాక్ సంబంధాలకు స్నేహ సద్భావాల ప్రాతిపదిక ఏర్పడితే పాతతగవులు క్రమంగా సమసిపోతాయనే మా నమ్మకం. ఇది చేయటంకన్నా చెప్పటం తేలికే. అయినా అలా ప్రయత్నించకపోవటం అంటే యీ ఉపఖండానికి భవిష్యత్తు లేకుండా చేయడమే. ఈ యత్నంలో ఎదురయ్యే ప్రతిబంధకాలెంత ప్రబలమైనవైనా అధిగమించవలసి వుంది.

బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ గుర్తించకపోవటం మొదటిప్రతిబంధకం. దీన్ని భుట్టో అతిసులభంగా – ఒక్క కలం పోటుతో – పరిష్కరించగలరు. భారత్, బంగ్లా, పాకిస్తాన్ల భవిష్యత్తులు ఒకదానికొకటి ముడివేసుకొన్నవి. న్యాయ, సమిష్టిసంక్షేమానికి త్రైపాక్షిక కృషిచేయటం మినహా మరో మార్గంలేదు. ఇదికాక పాకిస్తాన్, బంగ్లాదేశ్ లకు మాత్రమే సంబంధించినకొన్ని సమస్యలున్నవి. భారత్-పాక్ సంబంధాల దృష్ట్యానేకాక మొత్తం ఉపఖండం భవిష్యత్తు దృష్ట్యా కూడా యివి పరిష్కారం కావటం అవసరం. ఇందిరాగాంధీ, భుట్టోలు చర్చిస్తున్నప్పుడు షేక్ ముజిబుర్ రహమాన్ సమావేశంలో లేకపోవచ్చు; అయినా బంగ్లాదేశ్ కు సంబంధించిన సమస్యలు ప్రస్తావనకురావటం తప్పనిసరి.

[illegible] ఉన్మాదం మరో ప్రతిబంధకం. సామ్రాజ్యవాదం తోనూ, [illegible] ముడిపడ్డ [illegible], భారత్ తో స్నేహానికి [illegible].

ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ లాంటి అభివృద్ధినిరోధకులు అప్పుడే శిఖరాగ్ర సమావేశానికి వ్యతిరేకంగా గావు కేకలు పెడుతున్నారు. మన దేశంలోకూడా వాతావరణాన్ని విషపూరితం చేయాలని జనసంఘం ప్రయత్నిస్తోంది. గతంలోవలెనే ఉభయ దేశాలలోని మతతత్వవాదులూ శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నంచేసే దుష్టశక్తులతో ఏకమయ్యారు. మన దేశంలో యిటీవల ఏర్పడిన మత ఉద్రిక్తతలు, జరిగిన ఘటనలు సిమ్లా సమావేశాన్ని భగ్నం చేసేందుకు ఉద్దేశించబడినవే.

అదృష్టవశాత్తూ, శిఖరాగ్ర సమావేశం జయప్రదం కావాలనే శక్తులు దాన్ని భగ్నం చేయాలనే కోరికుంది కన్నా చాలా బలంగా వున్నాయి. ఉభయ దేశాలలోనూ వున్న యీ స్నేహం, శాంతి శక్తులు గట్టిగా నిలబడి భారత్-పాక్ ల మధ్య సుస్థిర శాంతికీ, శాశ్వత స్నేహానికి జరిగే కృషిని జయప్రదం చేయాలి.

(న్యూయేజ్, జూన్ 25)

తాడేపల్లి వద్ద ఆర్. టి. సి. బస్సుల ఢీ

15 మందికి గాయాలు

డ్రైవర్ పరిస్థితి విషమం

మంగళగిరి, జూన్ 26

రేపల్లె నుండి విజయవాడ వస్తున్న ఆర్. టి. సి. బస్సు, విజయవాడ నుండి గుంటూరు వెళుతున్న ఆర్. టి.సి.బస్సు నేటి ఉదయం ఇక్కడికి సమీపంలోని తాడేపల్లి వద్ద ఢీకొనగా ఒక డ్రైవర్ కి ప్రమాదకరమైన గాయాలు తగిలాయి. 15 మంది ప్రయాణీకులకు చిన్న చిన్న గాయాలు తగిలాయి. రేపల్లె నుండి విజయవాడ వస్తున్న బస్సులో ఎక్కువమంది గాయపడ్డట్లు తెలుస్తున్నది. గాయపడినవారందర్నీ బస్సులో గుంటూరు తీసుకువెళ్ళారు. అక్కడ ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ గోరే ప్రభృతుల ధర్నా

బొంబాయి, జూన్ 26

శ్రీయుతులు ఎన్. జి. గోరే, ఎం. ఆర్. దండావతేతో సహా 50 మంది సోషలిస్టుపార్టీ కార్యకర్తలు నేడు మహారాష్ట్ర శాసనసభ ముందు ధర్నా జరిపారు.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో హరిజనులపై జరుగుతున్న దౌర్జన్యాలను నిరసిస్తూ వారు ధర్నా జరిపారు.

బంగ్లాదేశ్ వరదలు

ఢాకా, జూన్ 26

సిల్హెట్ లో ఇప్పటి వరకూ 58 మంది ప్రాణాలు తీసిన వరదలు ఢాకా, మైమెన్ సింగ్ జిల్లాలకు ముప్పు తెచ్చిపెట్టాయి.

బంగ్లాదేశ్ మధ్య గుండా పోయే మేఘ్నా నది పొంగి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

భారత్-పాక్ శిఖరాగ్ర సమావేశాల చరిత్ర

(ఐ. పి. ఏ. విలేకరి)

సిమ్లా, జూన్ 26

భారత్ - పాకిస్తాన్ల మధ్య సిమ్లాలో ఈ నెల 28 నుండి శిఖరాగ్ర సభలు జరగనున్నాయి. భారత్ పాకిస్తాన్ల మధ్య 1947లో దేశ విభజన జరిగినప్పటినుండి తలెత్తిన సమస్యలపై అగ్రనాయక సమావేశాలు అనేకసార్లు జరిగాయి.

1947 లో

1947 లో కాశ్మీర్ను పాకిస్తాన్ ఆక్రమించే ప్రయత్నంలో పాకిస్తాన్ సైన్యాలను పంపగా భారత్ ఆ ప్రయత్నాన్ని వమ్ము చేసింది.

తూర్పుపాకిస్తాన్ మైనారిటీలసమస్య కూడ అప్పుడు భారత్ కు చాలా ఆందోళన కల్గించింది.

తూర్పు పాకిస్తాన్ నుండి పెద్ద ఎత్తున కాందిశీకులు వచ్చి పడుతున్నారు. మైనారిటీలపై దారుణమైన దౌర్జన్యాలు జరుగుతున్నాయన్న వార్తలుకూడా ఎంతో ఆందోళన కల్గించాయి.

నెహ్రూ-లియాకత్ ఆలీ

ఈ సమస్యల పరిష్కారానికై 1950 ఏప్రిల్లో ఢిల్లీలో భారత పాకిస్తాన్ ప్రధాన మంత్రుల శిఖరాగ్ర సమావేశం జరిగింది. నెహ్రూ-లియాకత్ అలీల సమావేశం వల్ల పరిమితమైన పరిష్కారం మాత్రమే జరిగింది మైనారిటీలకు పూర్తి రక్షణ కల్గించాలని అంగీకరించారు. ఆ తరువాత నెహ్రూ, లియాకత్ ఆలీఖాన్ అప్పటి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బి. సి. రాయ్ల మధ్య 1950 జూలై 24 న సమావేశం జరిగింది. ఢిల్లీ ఒప్పందాన్ని అమలు పరచడంలో ఇబ్బందులు తొలగించి మైనారిటీల మనస్సుల్లో భయాందోళనలను పోగొట్టేందుకు భారత పాకిస్తాన్ల ప్రధాన మంత్రులు. ఆయా దేశాల మైనారిటీ వ్యవహారాల మంత్రులైన విశ్వాస్, డాక్టర్ మాలిక్లు అలాగే తూర్పు పశ్చిమ బెంగాల్లోని మైనారిటీ కమిషన్ల చైర్మన్లు సమావేశాలు జరపాలని నిర్ణయించబడింది.

ఆ సమయంలో మైనారిటీల సమస్యను అన్ని దృక్కోణాలనుండి సమగ్రంగా చర్చించారు. అది భారత్ - పాక్ల మధ్య ప్రప్రథమ శిఖరాగ్రసభ.

ఆ తరువాత లియాకత్ అలీఖాన్ తుపాకి గుండుకు బలై మరణించారు.

పాక్లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. ఖ్వాజా నాజిముద్దీన్ పదవీచ్యుతుడయాక మొహమద్ అలీబోగ్రా ప్రధాని పదవి స్వీకరించారు.

నెహ్రూ-మొహమ్మద్ ఆలీ

ఆ తరువాత కొద్ది కాలానికి లండన్లో పర్యటిస్తున్న సమయంలో ఉభయ దేశాల ప్రధానులు నెహ్రూ, మొహమ్మదాలిబోగ్రాలు లండన్లో చర్చలు జరుపుతారని రెండు దేశాలు 1953 మే 23 న ప్రకటించాయి.

1950 ఒప్పందం, కాశ్మీర్ సమస్య ఇతర విషయాలు కూడా అందులో చర్చింపబడ్డాయి.

నెహ్రూ కరాచీ పర్యటన

ఈ సమావేశం అనంతరం నెహ్రూ కరాచీలో జూలై 25 నుండి 28 వరకు పర్యటించారు.

రెండు దేశాలమధ్య ప్రధాన సమస్యల్ని గురించి ఆపర్యటనలో నెహ్రూ చర్చించారు.

జులై 27 న సంయుక్త ప్రకటన వెలువడింది. కాశ్మీర్ సమస్య, కాలువలు, శరణార్థులు, పాకిస్తాన్లోని పెక్కు దేవాలయాలు, తూర్పు పశ్చిమ బెంగాల్ల మధ్య సమస్యలు అందులో ప్రస్తావించారు.

చర్చలలో ఎక్కువగా కాశ్మీర్ సమస్యే వచ్చింది.

సంభాషణలు ప్రాథమికమైనవని ప్రకటించారు. కాశ్మీర్ సమస్యపై ఉభయదేశాల వైఖరులు పరస్పరం అర్థం చేసుకోడానికి యిది ఉపయోగపడింది. ఆ తరువాత మహమ్మదాలి ఢిల్లీలో పర్యటించి కాశ్మీర్తో సహా అనేక ముఖ్య సమస్యలు చర్చించారు.

మహమ్మదాలి ఆ తరువాత పదవీచ్యుతుడై చౌదరి మహమ్మదాలిపదవిలోకి వచ్చారు. కాని అసలు అధికారాలన్నీ గవర్నర్ జనరల్ గులాం మహమ్మద్ గుప్పెట్లో ఉండేవి. 1955 లో గులాం మొహమ్మద్ నెహ్రూలమధ్య సమావేశం జరిగింది గాని ప్రయోజనం లేకపోయింది.

ఫిరోజ్ ఖాన్

పాకిస్తాన్లో సైనిక పాలన ఏర్పడిన సమయంలో ప్రధాని అయిన ఫిరోజ్ఖాన్ 1958 సెప్టెంబరు 20 న ఢిల్లీకి వచ్చారు. నెహ్రూతో 3 రోజులపాటు చర్చలు జరిపారు. సెప్టెంబరు 11న సంయుక్త ప్రకటన వెలువడింది.

“చర్చలు స్నేహపూరితంగా జరిగాయి తూర్పురంగంలో సరిహద్దు వివాదాల విషయంలో పరిష్కారానికి ఉభయ దేశాల ప్రధానులు వచ్చారు. కూచ్ బీహార్ విషయంలో కూడా పరిష్కారం కుదిరింది” అని ప్రకటన తెలిపింది.

నెహ్రూ - అయూబ్ ఖాన్

1959 సెప్టెంబరు 1 న పాక్ అధ్యక్షులు అయూబ్ఖాన్ నెహ్రూలు ప్రప్రథమ సమావేశం జరిపారు.

అయూబ్ఖాన్ కరాచీనుండి ఢాకా వెడుతుండగా పాలం విమానాశ్రయంలో రెండు గంటలపాటు ఈ సమావేశం జరిగింది. సంయుక్త ప్రకటన వెలువడింది. “ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధిపర్చేందుకు నిర్మాణాత్మకంగా కృషి జరగాలని అన్ని సమస్యలు శాంతియుతంగా స్నేహయుతంగా పరిష్కరించుకోవాలని” అందులో నొక్కి చెప్పారు.

నెహ్రూ అయూబ్ఖాన్ల శిఖరాగ్ర సమావేశం కరాచీలో 1960 సెప్టెంబరు 19 నుండి 23 వరకు జరిగాయి.

రెండు దేశాల మధ్య ఎంతోకాలంగా వివాదస్పదమైన సింధు నదీ జలాల వివాదంపై ఒక ఒప్పందం కుదిరింది. నెహ్రూ-అయూబ్ఖాన్,ఇరువురు సంతకాలు చేశారు.

ఇది రెండు దేశాల మధ్య ఐక్యాల సహకారానికి చిహ్నం అని ఈ సందర్భంగా అయూబ్ఖాన్ గృహంలో జరిగిన ఉత్సవంలో ప్రసంగిస్తూ నెహ్రూ చెప్పారు.

ఇది చారిత్రక ప్రాధాన్యత గలది అని అయూబ్ఖాన్ చెప్పారు.

ఆర్థిక వ్యవహారాలని గురించికూడ చర్చించారు. నెహ్రూ లాహోర్ సందర్శించారు. సెప్టెంబరు 23 న పౌర సన్మానం నెహ్రూకు జరిగింది. అయూబ్ కూడా అందులో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో రావి, బి. యస్. సట్లెజ్ నదీజలాలు భారత్ కు, సింధు, జీలం చీనాబ్ జలాలు పాకిస్తాన్కు వస్తాయి. ఒప్పందం ప్రకారం సింధు జీలం చీనాబ్ జలాలు కొన్ని ప్రాంతాలలో భారతకు కూడా వస్తాయి.

లాల్ బహదూర్, అయూబ్

1964 అక్టోబరు 12 న కరాచీలో భారత ప్రధాని లాల్బహదూర్శాస్త్రి, పాక్ అధ్యక్షులు అయూబ్ఖాన్ల మధ్య తొలిసారి సమావేశం జరిగింది. కైరో నుండి తిరిగి వస్తూ మధ్యలో లాల్బహదూర్ ఈ పర్యటన జరిపారు. చర్చల అనంతరం సంయుక్త ప్రకటన వెలువడింది.

“ఉభయదేశాలమధ్యసంబంధాలు మెరుగుపర్చాల్సిన ఆవశ్యకతను, సమస్యలను గౌరవ ప్రదంగా పరిష్కరించుకోవాల్సిన అవశ్యకతను” ఆ ప్రకటనలో ఉద్ఘాటించారు

తాష్కెంట్ చర్చలు

1965 లో సాయుధ సంఘర్షణ జరగటం, కాల్పుల విరమణ తర్వాత దౌత్య స్థాయిలో సంప్రదింపుల అనంతరం 1966 జనవరి 4 న భారత ప్రధాని లాల్బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షులు అయూబ్ఖాన్లు సోవియట్ లోని ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్లో శిఖరాగ్ర సమావేశం జరిపారు. పరిష్కారానికై సహకరించేందుకు సోవియట్ ప్రభుత్వం ముందుకు వచ్చింది.

తాష్కెంట్ ఒప్పందం ప్రకారం ఉభయ దేశాలు శాంతియుత సాధారణ సంబంధాలు నెలకొల్పుకోవాలని పట్టుబడ్డ యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకోవాలని, దౌత్య సంబంధాలు తిరిగి నెలకొల్పుకోవాలని, ఆర్థిక వాణిజ్య సంబంధాలు, కమ్యూనికేషన్లు పునరుద్ధరించుకొని సాంస్కృతిక ప్రతినిధివర్గాలను పంపుకోవాలని, పరస్పరం ద్వేషపూరిత ప్రచారాలకు స్వస్తి చెప్పాలని అంగీకరించారు.

భారత్ కు తిరిగి వచ్చే సమయంలో తాష్కెంట్లో గుండెపోటువల్ల శాస్త్రీజీ మరణించారు రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాల పునరుద్ధరణకు తాష్కెంట్ ప్రకటన ఎంతగానో ఉపయోగపడింది.

పాక్ దౌత్య సంబంధాలకు మంత్రివర్గం సుముఖత

న్యూఢిల్లీ, జూన్ 26

పాకిస్తాన్తో దౌత్య సంబంధాలు తిరిగి నెలకొల్పుకోవడంవల్ల అది ఉపఖండంలో శాశ్వత శాంతిస్థాపనకు ప్రయోజనకారి అయే పక్షంలో ఆ విధంగా దౌత్య సంబంధాలు ఏర్పాటుచేసుకోవడం పట్ల భారత ప్రభుత్వానికి ఎలాటి వ్యతిరేకత లేదనే అభిప్రాయం నేడిక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో వెల్లడైంది.

భుట్టోతో సిమ్లాలో జరిగే శిఖరాగ్ర సభలో చర్చకు వచ్చే అంశాల్ని గురించి మంత్రివర్గం చర్చించింది.

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్సింగ్ వివిధ విషయాలపై పాకిస్తాన్ వైఖరి బహుశా ఏ విధంగా వుండవచ్చో మంత్రివర్గ సభ్యులకు వివరించారు.

పాకిస్తాన్ వైఖరి ఎలా వున్నప్పటికీ శాంతిపట్ల, పాక్ ప్రజలతో స్నేహంపట్ల భారత్ ప్రగాఢ ఆకాంక్షని భారత్ ఈ చర్చలలోముఖ్యంగా ప్రకటించాలని పెక్కుమంది సీనియర్ మంత్రులు చెప్పినట్లు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్లోని భారత రాయబారి సుబిమల్దత్ శ్రీమతి గాంధీతో నేడు చర్చించారు శిఖరాగ్ర సమావేశం సమయంలో సీనియర్ మంత్రులంతా ఢిల్లీలోనే వుండాల్సిందిగా శ్రీమతి గాంధీ వారిని కోరినట్లు తెలుస్తున్నది. శిఖరాగ్ర సమావేశంలో చర్చించబడే అంశాలతో అవసరమైతే అత్యవసరంగా సంప్రదించడానికి వీలుగా శ్రీమతి గాంధీ పై విధంగా కోరారు.

బుధవారం భుట్టో రాక

న్యూఢిల్లీ, జూన్ 26

ఈనెల 28 వ తేదీ బుధవారంనాడు సిమ్లా శిఖరాగ్ర చర్చలకై భుట్టో తన 80 మంది ప్రతినిధివర్గంతోసహా భారత్ వస్తారు.

ఈ విషయాన్ని పాక్ రేడియో తెలిపిందని యు ఎన్ ఐ. తెలుపుతోంది లాహోర్ నుండి ప్రత్యేక విమానంలో ఈ ప్రతినిధివర్గం సిమ్లా చేరుకుంటుందని రేడియో ధృవీకరించింది. భుట్టో భారత్కు బయల్దేరే ముందు పాకిస్తాన్ దేశ ప్రజలనుద్దేశించి రేడియో ప్రసంగం చేస్తారనికూడా పాక్ రేడియో తెలిపింది. సిమ్లాలో తాను ఎంతకాలం వుండేది చర్చల సమయంలోనే నిర్ణయిస్తానని, నాలుగైదు రోజులకన్నా శిఖరాగ్ర సమావేశాలు వుండవని, పరిస్థితులను బట్టి అవసరమైతే సిమ్లాలో తన మకాం గడువును పొడిగిస్తానని నిన్న భుట్టో చెప్పినట్లు రేడియో తెలిపింది.

ఇలా ఉండగా పాకిస్తాన్లోని వివిధ రాష్ట్ర శాసనసభలలో భుట్టో పట్ల విశ్వాసం ప్రకటించే తీర్మానాలను ఆమోదింపచేయడానికి పీపుల్స్పార్టీ ప్రయత్నిస్తున్నది శిఖరాగ్ర సమావేశంతో భుట్టో చేపట్టే వైఖరికి పూర్తి తోడ్పాటు ప్రకటిస్తూ పశ్చిమ పంజాబ్ అసెంబ్లీ ఇటీవల తీర్మానించింది. పీపుల్స్ పార్టీకి మెజారిటీ ఉన్న సింధ్ అసెంబ్లీలో కూడా ఇలాటి తీర్మానం చేసిందని పాక్ రేడియో తెలిపింది.

మిశ్రమ ప్రభుత్వాలున్న బెలూచి, వాయువ్య సరిహద్దు రాష్ట్రాలలో కూడా తీర్మానాలు పెట్టడానికి పీపుల్స్ పార్టీ ప్రయత్నిస్తున్నది.

భుట్టో రేడియో ప్రసంగం

భారత కాలమాన ప్రకారం రేపు రాత్రి 8-45 కి భుట్టో పాకిస్తాన్ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారు భుట్టో ప్రస్తుతం లాహోర్లో ఉన్నారు. భుట్టోతోపాటు 29 మంది రేడియో టెలివిజన్ విలేకరులు సిమ్లా వస్తున్నారు. వారు శిఖరాగ్రసభ వార్తలను పంపుతారు.

రిట్రెంచ్ మెంట్

(1 వ పేజీ తరువాయి)

టాన్ని ప్రభుత్వం నిషేధించిందని అయన తెలిపారు.

వచ్చే జులై ఒకటవ తేదీనుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో రిట్రెంచ్ చేయబడే ఉద్యోగులకు తిరిగి ఉపాధి కల్పించేందుకుగాను ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అయన అన్నారు.

తొలగించబడ్డ సాగర్, శ్రీశైలం కార్మికులకు గ్రాట్యుటీ

మంత్రి నరసారెడ్డి వివరణ

హైదరాబాద్, జూన్ 26

శాసన సభ బడ్జెట్ సమావేశానంతరం, నాగార్జునసాగర్ కింద తొలగించబడిన కార్మికులకు హైకోర్టు తీర్పుననుసరించి ఉద్యోగ విరమణ నష్టపరిహారాన్ని మరియు గ్రాట్యుటీని యిచ్చే ఏర్పాటు చేస్తామని మేజర్ ఇరిగేషన్ శాఖమంత్రి శ్రీ పి. నరసారెడ్డి కార్మిక నాయకులు శ్రీయుతులు పూల సుబ్బయ్య, మోటూరు పరంధామయ్యలకు నేడు తెలియజేశారు.

1967 నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులక్రింద తీసివేయబడిన వర్క్చార్జ్డ్ ఉద్యోగులకు హైకోర్టు తీర్పు ప్రకారం పని విరమణ నష్టపరిహారం, గ్రాట్యుటీనిచెల్లించాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ తరపున శ్రీయుతులు పూల సుబ్బయ్య, మోటూరు పరంధామయ్యలు మంత్రికి ఒక మెమోరాండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పై విధంగా తెలియ జేశారు

వర్క్ చార్జ్డ్ ఉద్యోగులకు పదవి విరమణ నష్టపరిహారాన్ని, గ్రాట్యుటీని చెల్లించాలని 1970 లో హైకోర్టు యిచ్చినతీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అమలుపరచలేదని వారు మెమోరాండంలో తెలియజేశారు.

విజయవాడలో అగ్ని బాధితులకు విరాళాలు

ఇంతవరకు రు. 17,785 లు వసూలు

విజయవాడ, జూన్ 26

విజయవాడ అగ్నిబాధితుల సహాయార్థం 14 రోజులకు మొత్తం రు. 17785 వసూలు అయింది

జూన్ 25 వ తేదీన రు. 1338-89, 125 కిలోల బియ్యం వసూలయింది

జూన్ 26 వ తేదీన రు. 612-36 25 కిలోల బియ్యం వసూలయింది.

జూన్ 26 విరాళాలు

8 వ వార్డు దళం

సుభమంచి రంగారావు నాయకత్వాన జరిగిన వసూళ్ళు:

భవాని చుట్టలకంపెనీ వర్కర్స్	41-00
భవాని చుట్టలకంపెనీ బ్రాంచ్ వర్కర్స్	17-50
సుల్తాన్ చుట్టలకంపెనీవర్కర్స్	5-50
సుల్తాన్ చుట్టలకంపెనీ	5-00
దర్బార్ చుట్టలకంపెనీవర్కర్స్	34-50
చందన్ చుట్టల కంపెనీ వర్కర్స్	35-00
ఎర్రమాం జార్జి	5-00
బి. సూర్యనారాయణ	10-00
యస్. వెంకట్రావు	5-00
చెన్నూరి కనకారావు	10-00
చిల్లర వసూళ్ళు	22-86
బియ్యం	35 కిలోలు

సూర్యారావుపేట

మొవ్వ సుబ్బారావు	25-00
వేములపల్లి నాగభూషణం	50-00
డా॥ బి. రామారావు	50-00
భానోదయ ఇండస్ట్రీస్	116-00
మహబూబ్ అలీసాహెబ్	50-00
[illegible] ఇండస్ట్రీస్	25-00
పొట్లూరి సీతారామస్వామి	50-00
[illegible]	5-00

21-35 వార్డు దళం

మద్దిశెట్టి మాధవరావు	10-00
రాజవాతెపు రామారావు	10-00
నండ్యాల కృష్ణ	5-00
లంకా భాస్కరరావు	5-00
దాసరి కృష్ణమూర్తి	30-00
చిల్లర వసూళ్ళు	30-00

బియ్యం పావుబస్తా వసూలు అయినది.

జూన్ 25 వ తేదీ వసూళ్ళు

యువజన దళం

హుండీలద్వారా వసూలు	142-00

సత్యనారాయణపురం దళం

శ్రీమతి చిమ్మగడ్డ వసుంధరాదేవి	10-00
యం. శ్రీరామమూర్తి	5-00
చిల్లర వసూళ్ళు	51-00
అరబస్తా బియ్యం,	

కార్మికపురం, దుర్గాగ్రహారం దళం

రెడ్డి మహాలక్ష్మమ్మ	5-00
నెక్కళ్ళ వెంకటేశ్వరరావు	5-00
గణాపా చిన్నహనుమంతు	5-00
పై రాజకుమారి	5-00
చిల్లర వసూళ్ళు	161-05
బియ్యం ముప్పావుబస్తా	

సూర్యారావుపేట దళం

గుంటుపాటి వెంకటేశ్వరరావు	25-00
పాలడుగు చంద్రశేఖరరావు	20-00
చుక్కపల్లి [illegible]	50-00
పి. వి. సుబ్బారావు	25-00
వి. వి. క్రిష్ణారావు	25-00
బి. గోవిందరాజులు	25-00
అన్నే [illegible]	50-00
వల్లభనేని శివరామక్రిష్ణయ్య	50-00
కొల్లి గోపాలక్రిష్ణ	25-00
[illegible]	50-00
దుర్గా డీసెల్ హౌస్	25-00
గద్దె రామారావు	50-00
నిమ్మగడ్డ రంగారావు	[illegible]
ఎ. ఎస్. రామారావు	10-00
సి. వి. కె. రెడ్డి	10-00
శ్రీమతి యస్. అనసూయ	5-00
యస్. విశ్వనాథం	5-00
సి. హెచ్. వెంకటేశ్వరరావు	5-00
శ్రీమతి సి. రామలక్ష్మి	5-00
టి. బసవపున్నారెడ్డి	5-00
సి. వి. [illegible]	5-00
చిల్లర వసూళ్ళు	50-00

1, 2 వార్డుల దళం

గంగవరపు కొండయ్య	30-00
ముప్పా నారయ్య	25-00
జగుపతి నారాయణ	25-00
బొబ్బూరి శ్రీరాములు	25-00
ముప్పా కృష్ణమూర్తి	20-00
మహమ్మద్ మూసా	10-00
[illegible]	10-00
బొబ్బూరి వెంకటయ్య	10-00
కమ్మం వెంకయ్య	5-00
యం. [illegible]	5-00
యం. సత్యనారాయణ	5-00
శ్రీరాం [illegible]	10-00
[illegible]	5-00
పొన్నపల్లి నారాయణ	5-00
సెవెన్ హిల్స్ కంపెనీ	5-00
[illegible]	5.00

యువజన మిత్ర బృందం

3 వ వార్డు

చిల్లర వసూళ్లు	10-00

7 వ వార్డు

పి. లక్ష్మణరావు	5-00
చిల్లర వసూళ్ళు	5-00
హుండీ వసూళ్ళు	48-84
కె. వెంకట్రామయ్య (మాదల్)	40-00

మార్క్సిస్టుపార్టీ నిర్మాణ బలహీనతలు

మధుర, జూన్ 26

తమ పార్టీ నిర్మాణం చాలా బలహీనంగా వున్నదని మార్క్సిస్టుపార్టీ నాయకత్వం అంగీకరించినట్లు యు ఎన్ ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

మార్క్సిస్టుపార్టీ వర్గాల ద్వారా ఈ విషయం తెలుస్తున్నదని గూడా యీ విలేకరి వ్రాస్తున్నాడు

యు ఎన్. ఐ విలేకరి యింకా యిలా వ్రాస్తున్నాడు.

ఇందిరాగాంధీ నయా అతివాద నినాదాలు సృష్టించిన భ్రమలకు వ్యతిరేకంగా ఎలా పోరాడాలి. పార్టీకి బలమైన కేంద్రాలను ఎలా తిరిగి రాబట్టుకోవాలి అన్న సమస్యను రేపిక్కడ ప్రారంభం అయ్యే మార్క్సిస్టు పార్టీ 9 వ మహాసభ చర్చించ నున్నది.

కొన్ని రాష్ట్రాలలో తమ పార్టీ బలం స్తంభించిపోయింది కాబట్టి, లేదా తగ్గిపోయింది కాబట్టి, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అధికారం కోల్పోయాము కాబట్టి ఎదురుతిరిగిన యీ పెల్లువను ఎలా ఎదుర్కోవాలి అన్న విషయంపై ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య ప్రతినిధుల అభిప్రాయాలను అడుగుతారు.

దేశ వ్యాపితంగా దిగ్భ్రమ కలిగించిన ఇందిరా "కెరటాన్ని" మార్క్సిస్టు పార్టీ నాయకత్వం గమనించింది.

దేశంలోని అవసరాలతో పోల్చి చూస్తే తమ పార్టీ నిర్మాణ బలం బలహీనంగా వున్నట్లు పార్టీ నాయకత్వం అంగీకరించిందని మార్క్సిస్టుపార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ బలహీనతని అధిగమించ వలసిందిగా పార్టీ సభ్యులకు ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్యా తాను ప్రవేశపెట్టె నిర్మాణ నివేదికలో విజ్ఞప్తి చేస్తారని గూడా యీ వర్గాలు తెలిపాయి.

కేంద్రకమిటీ చర్చల్లో యేమి జరిగిందో తెలియక పోయినప్పటికీ,పార్లమెంటరీపంథా, సాయుధ పోరాటం, ఓర్మితో గూడిన రాజకీయ పోరాటం, క్రియాశీలమైన పోరాటాలలో పార్లమెంటరీ పంథాను సమతూకంగా కలిపే విధానం తదితర ప్రత్యామ్నాయ మార్గాలపై కేంద్ర కమిటీ చర్చించినట్లు భావింపబడుతున్నది.

విదేశీ పరిశీలకులు ఎవ్వరూ యీ మహాసభకు హాజరు కావడంలేదు. ఇలా జరగడం యిది మూడవసారి.

థామస్ లీ

రైల్వే సర్వీసు కమిషన్ ఛైర్మన్ పదవీ స్వీకారం

మద్రాసు, జూన్ 26

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మానేజరుగా రిటైర్ అయిన శ్రీ థామస్ లీ మద్రాసు రైల్వే సర్వీసు కమిషన్ చైర్మన్ పదవీ బాధ్యతలను నేడు స్వీకరించారు.

కూల్చివేత

(1 వ పేజీ తరువాయి)

బడు దాడులు చేశారు

మరో అరగంట తరువాత కూడ అమెరికా యుద్ధ విమానాలు యింకా హానోయ్ శివార్లలోనే వున్నాయని పౌరులకు లౌడ్ స్పీకర్లలో తెలియచేశారు.

దక్షిణవియత్నాంలో భీకర పోరాటం

దక్షిణ వియత్నాం ఉత్తర రంగంలో హ్యూనగరానికి దక్షిణ వున్న కీలుబొమ్మ సైన్యాల వలయంపై విముక్తియోధులు పెద్ద ఎత్తున దాడి జరిపారు.

విముక్తియోధుల దాడికి తట్టుకోలేక పోతున్న కీలుబొమ్మ సైన్యాలకు అమెరికా విమానాలు పెద్దయెత్తున వచ్చి కాపాడేందుకు ప్రయత్నించాయి.

హ్యూనగరానికి ఉత్తరంగా 40 కిలోమీటర్ల దూరంలోవున్న మైఖాన్ నదివద్ద కీలుబొమ్మ సైన్యాలపై 1000 రౌండ్ల కాల్పులను విముక్తియోధులు జరిపారు.

నగరానికి పశ్చిమంగా హైవే-1 పై వున్న పర్వత స్థావరంవద్ద కూడా భీకరపోరాటం జరుగుతున్నది. ఉత్తర రంగంలో యీరోజు మొత్తం 100 బి-52 విమానాలు దాడులలో పాల్గొన్నాయి

దానాంగ్ నుండి థాయ్ లాండ్ కు

దక్షిణ వియత్నాంలోని పెద్ద వైమానిక స్థావరం దానాంగ్నుండి దాదాపు అన్ని వైమానిక స్క్వాడ్రన్లను పొరుగునవున్న థాయ్లాండ్లోని వివిధ స్థావరాలకు తరలించారు.

వియత్నాంనుండి సైన్యాల ఉపసంహరణలో భాగంగా యీ చర్యను పరిగణించినప్పటికీ దీనివల్ల వైమానిక యుద్ధంపై ప్రభావం వుండదని సైనికవర్గాలు తెల్పాయి.

వియత్నాంలో అమెరికా సైనికులసంఖ్య 60 వేలనుండి 54 వేలకు పడిపోయిందని సైనికశాఖ ప్రకటించింది.

గుంటూరులో జూట్ కార్మికసమ్మె కొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూన్ 26

గుంటూరులో శ్రీ భజరంగ జూట్మిల్లు కార్మికులు రెండువేలమంది ఈ రోజు 5 వ రోజున విజయవంతంగా సమ్మె కొనసాగించారు. కలకత్తాలో జూట్మిల్లు కార్మికులకు యిస్తున్న వేతనాలు తమకు కూడా ఇవ్వాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు.

వర్కర్సు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు కనపర్తి నాగయ్య, యం. జె. మోహనరావుల నాయకత్వాన కార్మికులు ఈ నెల 22 తేదీ నుంచి విజయవంతంగా సమ్మెను కొనసాగిస్తున్నారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ భూమిస్వాధీనంపై మంత్రి వివరణ

రాష్ట్ర శాసనసభలో

హైదరాబాద్, జూన్ 27

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి 3847 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు, 5853 ఎకరాల ప్రయివేటు భూమినిస్వాధీనం చేసుకోవాలని సంకల్పించినట్లు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

ప్రయివేటుభూమినిస్వాధీనంచేసుకోవటం వల్ల 2019 రైతు కుటుంబాలు దెబ్బతింటాయని అన్నారు.

స్వాధీనం చేసుకోబోయే భూమి విషయంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసినట్లయితే దెబ్బతినే కుటుంబాల సంఖ్య మారవచ్చునని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం 9 గ్రామాలకు చెందిన ప్రయివేటు భూములను స్వాధీనం చేసుకోవటం జరుగుతుందని చెప్పారు.

దెబ్బతినే గ్రామీణులకు పునరావాసం కల్పించే విషయంపై ఇంతవరకు ఎలాంటి నిర్ణయం చేయలేదని అన్నారు.

సమగ్ర భూసంస్కరణల అమలుకు రైతు, వ్యవసాయ కార్మిక పోరాటాలు

ఏలూరు సదస్సులో శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు

వంకా సత్యనారాయణ ప్రభృతుల పిలుపు

ఏలూరు, జూన్ 26

సమగ్ర భూసంస్కరణలు అమలు జరగాలంటే రైతులు, వ్యవసాయ కార్మికులు సమైక్యపోరాటం సాగించాలని రాష్ట్ర రైతు సంఘ నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నిన్న ఇక్కడి సదస్సులో ఉద్ఘాటించారు.

వై. యం. హెచ్. ఏ. హాలులో జరిగిన భూసంస్కరణల సదస్సుకు ఏలూరు, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు, తణుకు, భీమవరం, నర్సాపురం తాడేపల్లిగూడెం తాలూకాల నుండి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా రైతు సంఘం ఆధ్వర్యాన ఈ సదస్సు జరిగింది.

సదస్సుకు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీ మాన్యం నరసింహారావు సదస్సు లక్ష్యాన్ని వివరించారు.

గతంలో ప్రభుత్వ దమనకాండను ప్రతిఘటించి 'దున్నేవాడికే భూమి' అనే నినాదంతో జిల్లా రైతాంగం, వ్యవసాయ కార్మికవర్గం సాగించిన మహత్తరపోరాట చరిత్రను శ్రీ సుబ్బరాజు వివరించారు.

అనంతరం కొవ్వూరు తాలూకా చుర్నిగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీ లక్ష్మీపతిరావు ప్రసంగించారు. స్వాతంత్ర్యంవచ్చి 25 ఏళ్ళయినా ప్రభుత్వం సరైన భూసంస్కరణలు అమలు చేయలేదన్నారు. కొద్ది రోజులక్రితం ఇదే హాలులో పెద్ద ఆర్భాటంతో జరిగిన భూస్వాముల సదస్సులో తనను సగంలో ప్రసంగం ఆపివేయమన్నారని చెపుతూ భూసంస్కరణలకు వ్యతిరేకంగా వారు సాగిస్తున్న ఆందోళన చాల ప్రమాదకరమైనదనీ దానిని ప్రజలంతా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. "బలహీన వర్గాల"నుండి కాంగ్రెసు టికెట్‌పై శాసనసభకు ఎన్నికయిన వ్యక్తులు ఇప్పుడు ధనికులకు వంతపాడడం విచారకరమన్నారు. రాజకీయ విభేదాలు వదిలి భూసంస్కరణలను శక్తివంతంగా అమలు జరిపేందుకు అందరూ సమైక్యంగా పోరాటం జరపాలన్నారు.

తర్వాత శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావును శాసనసభ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ సభికులకు పరిచయం చేశారు.

శ్రీరాజేశ్వరరావుప్రసంగిస్తూస్వాతంత్ర్యానికిముందూ, ఆతర్వాత భూసంస్కరణల చరిత్రను సవివరంగా చెప్పారు. భూసంస్కరణలను గొప్ప "సోషలిస్టు చర్యగా" అభివర్ణిస్తూ కాంగ్రెస్‌వారు చేస్తున్న ప్రచారాన్ని ప్రస్తావించారు. శాసనాలు చేసినంతలో ఏమీ కాదనీ భూస్వాములు సాగిస్తున్న దుష్ప్రచారం పట్ల పేద ప్రజానీకం, రైతాంగం జాగ్రత్త వహించాలన్నారు.

మనదేశం ఆర్థిక స్వాతంత్ర్యం వైపుగా మరో అడుగు వెయ్యాలంటే, మనం సాధించిన స్వాతంత్ర్యం లక్ష్యాలు సిద్ధించాలంటే దేశవ్యాప్తంగాఉన్న భూసమస్యను ముందు పరిష్కరించాలి. కాంగ్రెస్ పాలకులు ఇంత కాలం అత్యంత కీలకమయిన సమస్యను పరిష్కరించకుండా 25 సంవత్సరాలు జాప్యం చేశారు.

ఈ జాప్యంవల్ల జరిగిన ఈ దుష్ఫలితాలు దేశంలో మనకు అతిస్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి అన్నారు. జనాభా పెరుగుదల గురించీ, ఇతర సమస్యల గురించీ పెట్టుబడిదార్లు చేస్తున్న వంటివాదనలను తిరస్కరిస్తూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సంపద కేంద్రీకరణ మొదలైనసమస్యలు పెట్టుబడిదారీ వ్యవస్థ దుష్ఫలితాలే నన్నారు.

శ్రీ వంకా ప్రసంగం

గతంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన భూసంస్కరణల బిల్లులూ, చట్టాల లోపాలన్నీ పరిష్కరించటంలో విఫలమయ్యాయని శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

ఈనాడు అందరూ భూసంస్కరణలు కావాలనేఅంటున్నారు. కాని వాటికిఎవరికి వారు తమకు నచ్చిన భాష్యాలు చెప్పుకుంటున్నారని అన్నారు.

దేశంలో "నవ్య విప్లవం" గ్రామీణ, పట్టణ ప్రాంతాలపై దాని ప్రభావం సంపద కేంద్రీకరణ గురించి ఆయన సవివరంగా చెప్పారు.

ఇంతకాలం ప్రభుత్వం సహకార సంఘాలు, బ్యాంకులు ఇచ్చిన రుణాలు భూస్వాముల ప్రయోజనాలకే ఉపయోగపడ్డాయి తప్ప పేదలకు జరిగిందేమీ లేదన్నారు.

దేశంలో రాజకీయ పరిణామాలు, కాంగ్రెసు చీలిక పర్యవసానాలను వివరించారు. ఆర్డినెన్సులు వచ్చినపుడు రాష్ట్రంలో ఒక్క ముఖ్య మంత్రి తప్ప మంత్రులు ఎవ్వరూ నోరుమెదపడం లేదన్నారు.

గతంలోలాగానే ఈ శాసనాలను కూడా భగ్నం చేసే ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కష్టజీవులంతా సమైక్య పోరాటం సాగించాలన్నారు.

సోషలిస్టు చర్యగాదు

భూసంస్కరణలు అసలు సోషలిస్టు చర్య కానేకాదని, దీనివల్లనే సోషలిజం రాబోవటం లేదని అన్నారు. మన దేశం కేవలం ఒక అడుగు ముందుకు వెయ్యటానికి ఈ చర్య తోడ్పడుతుందన్నారు.

గరిష్టపరిమితికిలోపున భూములున్న రైతుల రుణాలపై మారటోరియం ప్రకటించాలని శ్రీ వంకా డిమాండ్ చేశారు. భూమి పంపకం జరిగితే రాళ్ళ నుండి రతనాలు పండించే ప్రజలు మనకున్నారని చెప్తూ భూసంస్కరణలవల్ల ఉత్పత్తి పడిపోతుందనే భూస్వాముల వాదనలకు సమాధానమిచ్చారు.

శ్రీ వై. వి. కృష్ణారావు సందేశం

సదస్సుకు హాజరు కాలేకపోయినందుకు రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ఒక సందేశంలో విచారం తెలిపారు. సదస్సు జయప్రదం కావాలని కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు.

అనంతరం కుటుంబ ప్రాతిపదికపై పరిమితి విధించాలనీ, సన్నకారు రైతులకు రుణాలివ్వాలనీ, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలో కరువు పరిస్థితులకు గురైన ప్రజానీకానికి ప్రభుత్వం సాయం చేయాలని, శిస్తు వసూళ్ళు నిలుపు చేయాలని, ఆ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కారుమూరి సత్యనారాయణరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రదర్శన

సాయంత్రం4-30 గంటలకు సదస్సుముగిసినతర్వాతప్రతినిధులంతా కోడిపళ్లన్నఅరుణ పతాకాలు చేబూని పట్టణ వీధులగుండా ప్రదర్శనజరిపారు. ప్రభుత్వఆర్డినెన్సులు, తర్వాత భూస్వాముల ప్రచారంతో సృష్టించబడిన వాతావరణంలో జరిగిన ఈప్రదర్శనప్రజలకు చాల ఉత్సాహం కలిగించింది. ప్రతి చోటా ప్రజలు గుమికూడి, "పట్టణ ఆస్తులపై పరిమితి విధించాలి" "దున్నేవాడికే భూమి" అన్న నినాదాలనుచాలా ఆసక్తితో విన్నారు. ఇటీవలనే భూస్వాముల సదస్సు కూడా జరగడంతో ఏలూరులోనిన్నటి భూసంస్కరణల సదస్సు ప్రాధాన్యత మరింత హెచ్చింది.

బహిరంగసభ

తర్వాత టాక్సీస్టాండులో జరిగిన బహిరంగసభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పూతి అప్పలస్వామి అధ్యక్షత వహించారు. భూసంస్కరణలగురించి శ్రీ మాన్యం నరసింహారావు సంక్షిప్తంగా వివరించారు.

శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కారుమూరి సత్యనారాయణరెడ్డి, అధ్యక్షులు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు ప్రసంగించారు.

అమ్మకి చీరపెట్టని వాడు.......

ఏలూరు, జూన్ 26

భూములను "జాతీయం" చేసేస్తున్నారని, చిన్న రైతులకు నష్టం వచ్చేస్తుందనీ భూస్వాములు చేస్తున్న వాదన "అమ్మకి చీర పెట్టనివాడు పినతల్లికి నగలు పెడతానన్నట్టుంద"ని శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నిన్న ఇక్కడ భూసంస్కరణల సదస్సులో చమత్కరించారు.

ఇంతకాలమూ చిన్న రైతులపై నిర్దాక్షిణ్యంగా దోపిడీ సాగించిన భూస్వాములకు హఠాత్తుగా ఈనాడు వారిపై "ప్రేమ వచ్చేసింది" అని ఆయన అన్నారు. (సభలో నవ్వులు)

స్త్రీలకు సమాన హక్కులనే మాటే ససేమిరా గిట్టని ఈభూస్వాములు, నేడు స్త్రీ ధనానికి ప్రత్యేక రక్షణ కావాలని కోరడం వింతగా ఉంది. అంతగా వారిని రక్షించాలని భావిస్తే పరిమితి వచ్చిన తర్వాత ఏడున్నర ఏడున్నర ఎకరాల చొప్పున కుటుంబంలోని భార్యాభర్తలు పంచుకోమ్మనండి అన్నారు.

నిగ్గదీసి అడగండి !

జులై 22 వ తేదీన రాష్ట్రం నుండి ప్రజానీకమంతా వేలాదిగా శాసనసభకు వెళ్ళాలని చెప్తూ, భూసంస్కరణలపై ఇప్పుడు నోరు మెదపని మంత్రులనూ, కాంగ్రెస్ శాసన సభ్యులనూ "నిగ్గదీసి అడగండి" అని చెప్పారు.

"మీరు మా వోట్లు పుచ్చుకుని ఇక్కడికి వచ్చారు. మా డిమాండులను అమలు చెయ్యండి" అని అడగాలని శ్రీ వంకా సత్యనారాయణ చెప్పారు.

1970 నుండి

భూసంస్కరణల చట్టం వర్తింపచేయాలి

నందిగామ తాలూకా భూసంస్కరణల సదస్సు డిమాండ్

నందిగామ, జూన్ 26

భూసంస్కరణల చట్టాన్ని 1970 సంవత్సరం నుంచి వర్తింపజేయాలని, స్త్రీధనంపేరిట, దేవస్థానాలపేరిట మినహాయింపులు యివ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నందిగామతాలూకా భూసంస్కరణలసదస్సుతీర్మానించింది.

నందిగామ తాలూకా భూ సంస్కరణల సదస్సు ఈ నెల 25న శ్రీ జల్లి ఏసోబు అధ్యక్షతన నందిగామలో జరిగింది.

సదస్సులో 23 గ్రామాలనుండి 300 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

రౌలత తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ యం. యస్. ఆర్. ఆచారి ఆహూతులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కొండ్రు సుబ్బారావు మాట్లాడుతూ, యావత్ దేశంలో వివిధ రాష్ట్రాలలో వస్తున్న భూపరిమితి చట్టాల వెనుక కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాలు నడిపిన ఆందోళన, పోరాటాల పాత్ర ప్రధానంగా వున్నదని వివరించారు. గతంలో వలెనే ప్రజలను మాయ చేసే విధంగా గరిష్ట పరిమితి చట్టాలుచేస్తేప్రజలు ఇక సహించే స్థితిలో లేరని, పేదలకు భూమిలభించే విధంగా [illegible] చట్టాలు రావాలని భూమి పంపకం సక్రమంగా అమలు చేయడం, వ్యవసాయ కార్మికులకు ప్రాతినిధ్యంవుండే ప్రజా కమిటీలను ఏర్పరచాలని కోరారు.

వ్యవసాయ కార్మిక సంఘం భూసంస్కరణలతోపాటు, న్యాయమైన వేతనాల కొరత, అస్పృశ్యతను తొలగించుటకు, అభివృద్ధి ప్రణాళికలు హరిజన ఇతర పేద ప్రజలకు వినియోగపడే విధంగా తయారు చేయాలని మన్నార్ గుడి మహాసభ కార్యక్రమం తీసుకొన్నదని వివరించారు.

ఈప్రకారమైన భూసంస్కరణల కొరకు జూలై 22న హైదరాబాదులో కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రజా ప్రదర్శనలో పెద్దసంఖ్యలో వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలని జిల్లా కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలధన్వంతరావు విజ్ఞప్తి చేశారు.

సమగ్రమైన భూసంస్కరణల చట్టం కొరకు పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని కోరారు. ముఖ్యంగా 1970 సంవత్సరం జనవరి నుంచి వర్తింపచేస్తూ చట్టం తేవాలని, స్త్రీ ధనం పేరిట, మత సంస్థలు, దేవస్థానాల పేరిట, మినహాయింపులు చట్టంలో కల్పించరాదని కోరారు.

భూసంస్కరణల నుంచి తప్పించుకోవటానికి యీమధ్య కాలంలో భూస్వాములు సృష్టించిన బినామీ కవుళ్ళను రద్దు చేయాలని కోరారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కాడమూరు దేవసుందరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో భూస్వాములు తిమ్మారెడ్డిగారిలాంటి వారి నాయకత్వాన భూసంస్కరణల చట్టం వస్తే అరాజకం వస్తుందని బెదిరిస్తున్నారని, పేదలంతా సంఘటితపడి వారి ఆటలను కట్టించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు, యీ సదస్సుకు హాజరు కావద్దని కొన్ని వ్యవసాయ కార్మిక పల్లెలలో బెదిరించారు. అయినప్పటికీ యీ సదస్సుకు అనేక పల్లెల నుంచి వ్యవసాయ కార్మికులు, పేద మధ్య తరగతి రైతులు హాజరయ్యారని చెప్పారు. జూలై 22న హైదరాబాదులో జరుగనున్న ప్రదర్శనకు పెద్దఎత్తున నందిగామ తాలూకా నుంచి ప్రజలను సమీకరించాలన్నారు. నందిగామ తాలూకాలో గత రెండు మూడు సంవత్సరాలుగా కరువు రావడాల [illegible] నున్నప్పటికి, కరువు అప్పులు వసూలు చేయడానికి ప్రభుత్వం పూనుకోవటాన్ని గర్హించారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ జల్లి ఏసోబు, మాగాణికి 10-15ఎకరములు మధ్య, మెట్టకు 25ఎకరములు గరిష్టపరిమితిగా నిర్ణయించాలన్నారు. భూమి పంపకం కొరకు పట్టి ఐక్య ప్రజా కమిటీలు ఏర్పరచాలని తీర్మానం ప్రతిపాదించగా శ్రీ తుమ్మేపల్లి సూర్యనారాయణ బలపరిచారు.

జిల్లా యువజన నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూసంస్కరణల పట్ల మార్క్సిస్టుపార్టీ పట్టీపట్టని వైఖరిని విమర్శిస్తూ, యీ చట్టాలవల్ల ఏమీ జరగదని వారు చెప్పేది ఓటమితత్వం తప్ప వేరేమీ కాదన్నారు. విద్యార్థి, యువజన, తదితర అన్ని రంగాల కార్యకర్తలు జూలై 22 ప్రదర్శనను జయప్రదంచేసే బాధ్యత తీసుకోవాలని కోరారు.

శ్రీ పల్లె లింగయ్య మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా వేలాదిపార్టీ కార్యకర్తలు పార్టీని త్యాగం చేసి నడిపిన పోరాటాల ఫలితంగా యీనాడు కనుచూపు మేరలోకి భూసంస్కరణల చట్టం రాబోతున్న సమయంలో వ్యవసాయ కార్మికులు, కార్యకర్తలు చురుకుగా కదలి [illegible] నడిపే అవకాశం [illegible]. ఇక మనవంతు కర్తవ్యం నిర్వహించాలని ఉద్రేకంతో [illegible].

400 మందితో ఊరేగింపు

సాయంత్రం గం. 6 లకు నందిగామ వీధుల్లో 400 మందితో ఊరేగింపు జరిగింది. ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగ సభలో కామ్రేడ్స్ కొండ్రు సుబ్బారావు, మాలెంపాటి బాలధన్వంతరావులు ప్రసంగించారు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో

దొంగతనాలు

శాసనసభలో ప్రస్తావన

హైదరాబాదు, జూన్ 26

హైదరాబాద్‌లోని ప్రపంచ ప్రఖ్యాత సాలార్‌జంగ్ మ్యూజియంలో వరుసగా దొంగతనాలు జరగటానికి సంబంధించి నేడు రాష్ట్ర శాసనసభలో సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు ప్రయత్నించారు.

ఈ విషయమై మ్యూజియం వ్యవహారాల మంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీకి శ్రీరత్నసభాపతి (స్వ) శ్రీ నారాయణరెడ్డి (కాం) నోటీసు యిచ్చారు.

ఈ మ్యూజియం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైనదని, మ్యూజియం బోర్డులో యిద్దరు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులున్నారని శ్రీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మ్యూజియంలో దొంగతనాలు జరిగిన అనంతరం యిందులో వస్తువులను తనిఖీచేసి, దొంగతనాల గురించి అంతర్జాతీయ మ్యూజియం సంఘానికి తెలియచేయడంగాని చేయక పోవటం విచారకరమని అయనన్నారు.

మ్యూజియంలో గత రెండు సంవత్సరాలుగా చిన్న చిన్న చిత్రపటాలు దొంగిలించబడుతుండగా, ఈ విషయాన్ని 3 రోజుల క్రితం మాత్రమే కేంద్ర గూఢచారశాఖకు నివేదించటం జరిగిందని అయన అన్నారు.

దీనికి సంబంధించిన అన్ని విషయాలు పరిశీలించ బడతాయని మంత్రి సమాధానమిచ్చారు.

ఈ మ్యూజియం కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో వున్నదని, స్వయం ప్రతిపత్తిగల బోర్డు ఈ మ్యూజియంను నిర్వహిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఒరిస్సాలో భూముల అన్యాక్రాంతాలపై నిషేధం

భువనేశ్వర్, జూన్ 27

ఒరిస్సా భూసంస్కరణల చట్టంలో నిర్వచించినట్లు పది స్టాండర్డ్ ఎకరాలకు మించి భూములు కలిగినవారు భూములను బదిలీ చేయటాన్ని నిషేధిస్తూ ఒరిస్సా ప్రభుత్వం నేడు ఒక ఆర్డినెన్సును జారీ చేసింది.

ఈ ఆర్డినెన్స్ నేటినుంచి అమలులోకి వస్తుంది. ఆర్డినెన్స్ అమలులోకి వచ్చిన అనంతరం 10 స్టాండర్డు ఎకరాలకు మించి భూములు కలిగివున్నవారు చేసే భూబదిలీలు గాని, లేక అమ్మటంగాని, బహుమతి చేయటంగాని జరిగితే అవి చెల్లనేరవు.

కొత్త తీర్పుల పర్యవసానంగా జరిగే అమ్మకాలకు కూడా ఈ ఆర్డినెన్స్ వర్తిస్తుంది.

ప్రభుత్వ అధీనంలోవున్న సంస్థలకు, కంపెనీలకు కార్పొరేషన్‌లకు దేవాదాయ ధర్మాదాయ సంస్థలకు ఈ ఆర్డినెన్స్ వర్తించదు.

ప్రస్తుత మారకవిలువలు యథాతథంగాకొనసాగింపు

యూరోపియన్ కామన్ మార్కెట్టు సభ్య దేశాల నిర్ణయం

లగ్జంబర్గ్, జూన్ 27

ప్రస్తుతమున్న మారక విలువల (నారో మార్జిన్ పథకం) పథకాన్ని కొనసాగించాలని యూరోపియన్ కామన్‌మార్కెట్టులోని ఆరుదేశాల ఆర్థికమంత్రులు గత రాత్రి అంగీకరించారు. పథకం కొనసాగింపును తొలుత అంగీకరించక చివరకు అంగీకరించింది.

పౌండ్ స్టెర్లింగ్ విలువను బ్రిటన్ పెంచిన దృష్ట్యా అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో సంక్షోభం ఏర్పడినప్పటికి అంతర్జాతీయంగా అనుమతించబడిన 4.5శాతం మారక పరిమితికి బదులు 2.25 శాతం మారక పరిమితిలోనే ఆరు దేశాల విదేశమారక విలువలను కొనసాగించాలని నిర్ణయించారు.

ప్రస్తుతం ఇటలీ కరెన్సీ "లీర్"మారకం విలువ తక్కువగావుంది. స్టెర్లింగ్ విలువను బ్రిటన్ పెంచినందున నారో మార్జిన్ పథకం నుండి ఉపసంహరించుకోగలనని ఇటలీ హెచ్చరించింది. అయితే గత రాత్రి కుదిరిన ఒప్పందం ప్రకారం జులై 15 నాటికి ఇటలీ, డాలర్లలో చెల్లించవలసిన అప్పులను చెల్లించటానికి, ప్రత్యేక నిధులను మంజూరు చేయడం జరుగుతుంది.

ఇటలీ మారక మార్కెట్టులో మామూలు పరిస్థితిని పునరుద్ధరించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి 15 రోజులలో యూరోపియన్ కామన్ మార్కెట్ దేశాల సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు ఆర్థికమంత్రులకు నివేదికలను అందజేస్తారు.

